మినీ కథ

# జవాబు లేని ప్రశ్న




— ఎస్. వేణుగోపాల్

"ఒరే విస్సూ, ఎడిటర్‌గారు నిన్నర్జంట్‌గా పిలుస్తున్నార్రా" అన్నాడు శర్మ. ఏదో అర్జంట్ పనిమీదనే పిలిచి వుంటారని వెంటనే ఎడిటర్ గదిలోకి ఆదరాబాదరాగా అడుగు పెట్టాను.

"హలో విశ్వం, రా కూర్చో"

"చెప్పండి" ఎడిటర్ ఎదుట వున్న కుర్చీలో కూర్చున్నాను.

"ఆ ఏంలేదు. 'మీ ప్రశ్న–మా జవాబు' శీర్షికకు జవాబులు ఇవ్వలేనంటున్నాడు మావాడు. మరి నువ్వు కాస్త ఖాళీగా వుంటే..."

"ఖాళీగా వుంటే సరిపోతుందా సార్, అంతటి శక్తి కూడా వుండాలి కదా!"

"ఫరవాలేదులేవోయ్, కొంచెం సరదాగా జవాబులు రాయి చాలు. మిగిలిందంతా నేను చూసుకుంటాను"

"ఒకే! డన్!"

"ఆ ఇదుగో, ఈ వారం జవాబులు ఇవ్వాల్సిన ప్రశ్నలు"

ఎడిటర్ ఇచ్చిన పాఠకుల ప్రశ్నలు చేతిలోకి తీసుకుని ఎడిటర్ గదిలోంచి బయటకి వచ్చాను.

ఒకటి, రెండు ప్రశ్నలు చూస్తే, జవాబులివ్వాలనిపించలేదు. పక్కన పడేశాను. కాస్త విసుగ్గానే మూడో ఉత్తరం తెరిచాను.

"ఎడిటర్, సూర్య (వారపత్రిక) విజయవాడ.

ఆర్యా, గతవారం టి.వి.లో శ్రీలంకను గురించి చూపించారు. అప్పట్నుంచి ఒకసారి ఆ దేశానికి వెళ్లి రావాలనిపిస్తోంది. దయచేసి రాకపోకలకు అయ్యే వివరాలు తెలుపగలిగితే సంతోషిస్తాను".

నమస్కారాలతో శ్రీమతి చంద్రముఖి, హెచ్.ఎం.టి. (ట్యూబ్‌లైట్స్ డి.), నర్సాపూర్‌రోడ్, హైదరాబాద్.

ఈ ప్రశ్నకు సరదాగా జవాబివ్వవచ్చనిపించింది. అందుకే, అలాగే మరికొన్ని ప్రశ్నలకు జవాబులిచ్చినా, ఈ ప్రశ్నకు మాత్రం కాస్త సరదాగా వుండేలా చూసుకున్నాను.

ఆవారం సూర్యలో వచ్చిన జవాబిది.

"మీరు హైదరాబాద్ నగరంలో వున్నట్లే లెక్క. కనుక వీలు చూసుకుని ఏ ట్రావెల్ ఏజెంట్‌ను కలిసినా అన్ని వివరాలు పొందవచ్చును. అయితే, ముఖ్యంగా మీరు విటమిన్ 'ఎమ్' మాత్రం సమృద్ధిగా వుండేలా చూసుకోగలరు".

పదిహేను రోజుల తరువాత శర్మ మళ్లీ వెనుకటిలాగే ఆత్రంగా పరుగెత్తుకుని వచ్చాడు నా దగ్గరికి.

"ఏరా శర్మ, ఎడిటర్‌గారు మళ్లీ నన్నే పిలుస్తున్నారా?" నవ్వుతూనే అడిగాను.

"అవును. ఇప్పుడు మాత్రం ఎడిటర్‌గారు నిన్ను మాత్రమే పిలుస్తున్నారు" అన్నాడు శర్మ వెటకారంగా.

శర్మ ఎందుకంత వెటకారంగా మాట్లాడుతున్నాడో నాకు అంతుపట్టలేదు.

అయినా శర్మను ఏమనాలి? "ఒ.కే.! ఒ.కే.! డోంట్ వర్రీ! బీ హ్యాపీ!" అంటూ ఎడిటర్ గదిలో ప్రవేశించాను.

"హల్లో విశ్వం, రా నీ తపస్సు ఫలించింది"

"తపస్సా! తపస్సు ఫలించడమేమిటి? అడిగితే సరి! అడిగేశాను ఆశ్చర్యంగా తపస్సా!"

"అవునోయ్, ఇదుగో నీ జవాబుకు వచ్చిన సరదా ప్రశ్న".

ఉత్తరం చేతిలోకి తీసుకున్నాను.

"అయినా ఇదేమిటి? ఈరోజు ఏప్రిల్ ఫస్టా! కాదే! చూస్తే సరి!"

ఉత్తరంలో ఇలా వుంది.

"...... మీరు ఇచ్చిన విలువైన సమాచారానికి నేనెంతో సంతోషిస్తున్నాను. కానీ, ఇక్కడ పరిస్థితి అందుకు విరుద్ధంగా వుంది. ఇక్కడి ఏ మెడికల్‌హాల్‌లో అడిగినా విటమిన్ 'ఎమ్' అనేదే లేదంటున్నారు. దయచేసి ఈ జవాబు మాత్రం ఇవ్వండి. ప్రస్తుత పరిస్థితిలో శ్రీలంకను సందర్శించాలంటే విటమిన్ 'ఎమ్' క్రమం తప్పకుండా తీసుకోక తప్పదా? ఒకవేళ తప్పదనుకుంటే దయచేసి అదెక్కడ దొరుకుతుందో, ఇతర వివరాలు తెలిపితే ఎంతయినా కృతజ్ఞురాలిని......"


కలర్. టీ.వి. రూ. 300 లకే

ఆశ్చర్యంగా ఉందా? కాని ఇది నిజం. దేశంలోనే మొట్ట మొదటిసారిగా స్కీము క్రింద జపాన్ మోడల్ రేడియో సైజు రంగుల టి.వి.ని పొందండి.చక్కని ధ్వని, అందమైన చిత్రం. 8 సం॥ గ్యారంటీ, స్కీముని సద్వినియోగ పరుచుకొనండి. టి.వి.తో పాటు కెమెరా ఫ్రీ.

MAHASHIV TRADERS,
(PO) LAL-BIGHA (GAYA) F/3

ఫ్రీ ఫ్రీ ఫ్రీ

మహిమ గల సిద్ధ ఉంగరము ఉచితము




మీరు చింతించుచున్నారా. ఈరోజే మీరు మీ విచారాన్ని మర్చిపోండి. ఉంగరాన్ని ధరించుట వల్ల మీరు కోరుకున్న స్త్రీ లేదా పురుషులు మీ వశమవగలరు. వ్యాపారమునందు లాభం కోర్టు వ్యవహారములందు జయము, పరీక్షల యందు ఉత్తీర్ణత, ఉన్నతమైన ఉద్యోగం, రోగము నుండి విముక్తి, కోరుకున్న వివాహము, మరియు మీ సమస్త కోర్కెలు గ్యారంటీగా నెరవేరగలవు. వెంటనే పేరు, రాశి వ్రాస్తూ ఉంగరాన్ని ఫ్రీగా పొందండి. మరియు మీ జీవితాలను సుఖమయము చేసుకోండి.

MAHA SHIVA SAKTI ASHRAM
(P.O.) LALBIGHA (GAYA) (F/3)